ప్రజాశక్తి

గురువారం 21 డిసెంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మాట తప్పిన ప్రభుత్వం

కశింకోటలో భిక్షాటనతో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

- **హామీలు విస్మరణ**
- **తాజా జిఒలో సదుపాయాల కోత**
- **అంగన్‌వాడీల్లో మరింత ఆగ్రహం**
- **ఉధృతం కానున్న సమ్మె**
- **నేడు మానవహారాలు**

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

అంగన్‌వాడీలపై ప్రభుత్వం పంతానికి పోతోంది తప్ప న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి మార్గాలను అన్వేషించడంలేదు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగుల కొట్టించి సచివాలయ సిబ్బందికి అప్పగిస్తున్న ప్రభుత్వం కేంద్రాల్లోని సరుకుల భద్రతను విస్మరించింది. పిల్లలకు సరఫరా చేసే సరుకులు పోతే అందుకు బాధ్యులెవరన్నదీ ఆలోచించడంలేదు. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన జిఒ పుండుపై కారంజల్లినట్లుంది. ఇంతవరకూ నెలకు రెండు సమావేశాలకు ఇచ్చే టిఎ, డిఎలు తాజా జిఒలో కార్యకర్త, సహాయకురాలుకు ఒక సమావేశానికి ఇవ్వనున్నట్లు పేర్కొంది. 2017 నుంచి ఇవ్వాల్సిన టిఎ, డిఎ బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం ఎటువంటి హామీ ఇవ్వలేదు. సహాయకులకు కార్యకర్తల ప్రమోషన్ వయస్సు 45 నుంచి 50 ఏళ్లకు పెంచింది. ప్రభుత్వ చర్యలు సమస్యలు పరిష్కరించేలా లేకపోవడంతో అంగన్‌వాడీలు సమ్మె కొనసాగిస్తున్నారు. గురువారం జిల్లా వ్యాపితంగా మండల కేంద్రాల్లో మానవహారాలు చేపట్టనున్నారు.

ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి

ప్రాజెక్టు ఆఫీసులకు అంగన్‌వాడీలు అధికారికంగా రెండు సమావేశాలకు, అనధికారికంగా అధికారులు అప్పగించిన వివిధ పనుల నిమిత్తం కనీసంగా మరో ఆరు సార్లు వెళ్లాల్సి వస్తోంది. ఈ సమావేశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని టిఎ, డిఎలు చెల్లించాల్సిందిపోయి గతంలో రెండు సమావేశాలకు ఇవ్వాల్సిన టిఎ, డిఎలను ఒక సమావేశానికి మిగతా 2లో..

భయపడేది లేదు

అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులకొట్టినా భయపడి వెనక్కుతగ్గేదిలేదు. శాంతయుతంగా సమ్మె చేస్తున్నాం. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుంది.

ఎం.నాగశేషు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) అనకాపల్లి జిల్లా కార్యదర్శి

విశాఖ ఎయిర్‌పోర్టులో చంద్రబాబు, బాలకృష్ణ

చంద్రబాబుకు ఘన స్వాగతం

విజయనగరం జిల్లా పోలిపల్లిలో తలపెట్టిన యువగళం - నవశకం సభలో పాల్గొనేందుకు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు విశాఖ మీదుగా వెళ్లిన క్రమంలో ఆయనకు ఎక్కడికక్కడ బుధవారం ఘన స్వాగతం లభించింది. ఆయన రాక కోసం విశాఖ ఎయిర్ పోర్టు వద్ద తెలుగు తమ్ముళ్లు ఉదయం నుంచే వేచి చూశారు. చంద్రబాబును చూడగానే సందడి చేశారు. బాబు వెంట ఆ పార్టీ హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఉన్నారు. బాబు రాక నేపథ్యంలో ఎయిర్‌పోర్టు పరిసర ప్రాంతాల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కప్పరాడ పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సురేష్‌కుమార్ బుధవారం కప్పరాడలోని జివిఎంసి ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. వివిధ సబ్జెక్టులపై విద్యార్థుల విషయావగాహనను, ఉపాధ్యాయుల పని తీరును పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షా విధానంపై అవగాహన కల్పించారు. ఐఎఫ్‌పి ప్యానల్ వాడకం, బైజూస్ కంటెంట్ వినియోగించుకుంటూ బోధించడాన్ని మిగతా 2లో..

నాసిరకం మందులు అరికట్టాలి

వార్త 2లో..

నేడు చింతపల్లికి సిఎం జగన్ రాక

వార్త 7లో..

మున్సిపల్ వర్కర్ల సమ్మెను జయప్రదం చేయండి

వార్త 2లో..

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ప్రారంభం

విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ధర్నాలు వార్త 5లో..

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగర వాసులకు తాగునీటి సమస్యలు లేకుండా పలు చర్యలు చేపడుతున్నట్టు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. బుధవారం నగర పరిధి మద్రిపాలెం వద్దగల నిరంతర తాగునీటి సరఫరా పథకం ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలను, నీటి సరఫరా విధానాన్ని జివిఎంసి పర్యవేక్షక ఇంజినీర్ కెవిఎన్.రవిని అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం స్మార్ట్ వాటర్ వర్కింగ్ సిస్టం వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పర్యవేక్షక ఇంజినీర్ కెవిఎన్.రవి, ఎన్‌సిసి లిమిటెడ్ ప్రతినిధి రంగారావు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎడిబి నిధులతో చేపట్టిన ఈ తాగునీటి సరఫరా పథకం నుంచి 40.39 స్క్వేర్ కిలోమీటర్ల ద్వారా 48 వేల కనెక్షన్లు లక్ష్యంకాగా ప్రస్తుతం పదిహేను వేల నీటి కనెక్షన్లు ద్వారా నీటి సరఫరా అందిస్తున్నారని, మౌలిక నీటి కనెక్షన్లను త్వరితగతిన మిగతా 2లో..

వాసుపల్లిపై వైసిపి సీనియర్లు ధ్వజం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలోని వైసిపికి చెందిన ఎనిమిది మంది కార్పొరేటర్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌పై తిరుగుబాటు చేసి 24 గంటలు కాకుండానే నియోజవర్గంలోని పలువురు వైసిపి సీనియర్ నాయకులు తిరుగుబావుటా ఎగరవేశారు. నియోజవర్గానికి చెందిన వైసిపి సీనియర్ మాజీ కార్పొరేటర్, దళిత నేత కొప్పుల వెంకటరావు, మరొక మాజీ కార్పొరేటర్ పోలిపల్లి జ్యోతి తదితరులు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

మాట తప్పిన ప్రభుత్వం

తగ్గించింది. ఈ చర్యలు అంగన్‌వాడీల్లో అసంతృప్తిని పెంచాయి. ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని, అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని నాలుగేళ్ల నుంచి ప్రభుత్వానికి అంగన్‌వాడీలు విన్నవించుకుంటూ వస్తున్నారు. ప్రభుత్వం వినిపించుకోకపోవడంతో అనేక సార్లు ఆందోళనలు చేశారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో అనివార్యంగా ఈ నెల 12 నుంచి సమ్మెకు దిగారు. గ్రాట్యూటీ, ఉద్యోగ విరమణ, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును, పెరుగుతున్న ధరలకు తగినట్లు పిల్లల మెనూ ఛార్జీలు పెంచాలని, తెలంగాణ కంటే ఎక్కువ జీతం చెల్లిస్తామని ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలుచేయాలని అంగన్‌వాడీలు అడుగుతున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సిన ప్రభుత్వం మాట తప్పింది. హామీలను అమలుచేయాలని శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై నిర్బంధం ప్రయోగిస్తోంది. కఠినంగా వ్యవహరిస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను రాత్రుల్లో పగలుకొట్టిస్తోంది. సచివాలయ సిబ్బందికి అంగన్‌వాడీ కేంద్రాలను అప్పగిస్తోంది. వాలంటీర్లను కూడా రంగంలోకి దించుతోంది. అంగన్‌వాడీలను భయపెట్టడానికి ప్రభుత్వం ఎన్ని మాయోపాయాలు పన్నినా అంగన్‌వాడీల సమ్మెకు లబ్ధిదారులు, గ్రామస్తుల మద్దతు లభిస్తోంది. జిల్లాలో 1725 మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు, 183 మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 1693 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 1663 మంది సహాయకులు, 173 మంది మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మెలో వున్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

పూర్తి చేయాలని అన్నారు. ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా పైపులైన్లను, మరమ్మతులను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బంది లేకుండా నీటి సరఫరా వ్యవస్థను పటిష్ట పరచాలన్నారు. పద్మనాభపురంలో పంపింగ్ హౌస్ స్థల వివాదం సమస్యపై వెంటనే చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పథకానికి ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉన్నందున నిధుల విడుదలకు వెంటనే ప్రభుత్వానికి లేఖ రాయాలని ఎస్ఇ రవిని ఆదేశించారు. మొత్తం 6 రిజర్వాయరులలో 4 రిజర్వాయర్లు ఇప్పటికే పూర్తయినందున, మిగిలిన వాటిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. తాగునీటి పైపులైన్ల పనులను జనవరి 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీర్ వేణుగోపాల్, కార్యనిర్వాహక ఇంజినీర్ మత్స్యరాజు, జోన్-5 కమిషనరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాసుపల్లిపై వైసిపి సీనియర్లు ధ్వజం

బుధవారం సాయంత్రం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నుంచి నెగ్గిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తన వ్యక్తిగత స్వప్రయోజనాల కోసం, అధికార వైసిపిలో చేరారని ఆరోపించారు. పార్టీ అధినాయకత్వం సూచన మేరకు మొదటినుంచీ వైసిపిలో ఉన్న తాము ఆయనతో కలిసి పని చేయడానికి ఇష్టపడ్డామని చెప్పారు. అయితే గణేష్ కుమార్ తమ వంటి సీనియర్లను పట్టించుకోవడం మానేశారని ఆవేదన చెందారు. వార్డుల్లో పర్యటించినప్పుడు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల సందర్భంలోనూ కనీసం మాటవరసకు కూడా తమను సంప్రదించటం లేదని విమర్శించారు. గణేష్ కుమార్ వల్ల తమకు జరిగే నష్టం కంటే, పార్టీకి జరిగే నష్టం అధికంగా ఉందని తెలిపారు. అతని వైఖరిలో మార్పు వస్తుందని తాము ఇంతవరకూ వేచి ఉన్నామని, అయినప్పటికీ మార్పు రాలేదు సరి కదా తమపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి పరిస్థితులలో దక్షిణ నియోజకవర్గం నుంచి అధికార వైసిపి అభ్యర్థిగా గణేష్ కుమార్‌ను పోటీకి నిలిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయనకు తాము సహకరించేది లేదని కుండ బద్దలుకొట్టారు. గణేష్ కుమార్‌కు పార్టీ టిక్కెట్టు ఇవ్వకూడదన్నారు. ఇదే విషయాన్ని వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి వైవి.సుబ్బారెడ్డి దృష్టికి తాము తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు రంధి గోపి, బత్తిన నాగరాజు, అలమండ విజయ్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

కప్పరాడ పాఠశాలలో తనిఖీలు

అభినందించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విద్యా లక్ష్యాల సాధనకు తగు సూచనలిచ్చారు. అదే విధంగా కప్పరాడ ప్రాథమిక పాఠశాలలో బాల్యం కేంద్రాన్ని సందర్శించి అక్కడి విద్యార్థులతో ఆల్ఫాబెట్స్ రాయించారు. ఒకటో తరగతి విద్యార్థుల చేత వ్యక్తిగతంగా కూడికలు చేయించారు. ఉపాధ్యాయుల పనీతీరు పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ, ఎపిసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎయులో చిన్నయసూరి జయంతి వేడుకలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగంలో పరవస్తు చిన్నయ సూరి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పరవస్తు చిన్నయసూరి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో నరసింహారావు మాట్లాడుతూ పద్యానికి ఆద్యులు నన్నయ అయితే గద్యానికి చిన్నయ ఆద్యులని తెలిపారు. వారు తెలుగు భాషామతల్లి మెడలో అలంకరించిన పూదండ వంటివారని కొనియాడారు. విద్యార్థులు సులభంగా, సరళంగా తెలుగు భాషా మాధుర్యాన్ని గ్రహించటానికి నీతిచంద్రికలోని మిత్రలాభం, మిత్రబేధం రచించిన భాషాసేవకుడన్నారు. వ్యాకరణ సంప్రదాయానికి చిన్నయసూరి అందించిన సేవలను ప్రస్తుతించారు. చిన్నయసూరి కుటుంబ వారసుడు ఫణిశయన సూరి తమ కుటుంబ చరిత్రను వివరించారు. డాక్టర్ వెంకట సూర్యారావు చిన్నయ సూరి జీవిత విశేషాలను, పండితుడుగా ఆయన సాధించిన విజయాలను తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య వెలమల సిమ్మన్న, డాక్టర్ ఎ.వెంకటేశ్వర్లు, డాక్టర్ పెండ్యాల లావణ్య పాల్గొన్నారు.

నాసిరకం మందులు అరికట్టాలి

- సమ్మె బాట పట్టిన మెడికల్ రిప్స్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : నాసిరకం మందులను అరికట్టాలని, మందుల రంగంలో ప్రభుత్వ కంపెనీలను బలోపేతం చేయాలని ఎపి మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా కార్యదర్శి డి.స్రవంత్, రాష్ట్ర కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి డిమాండ్ చేశారు. ఎఫ్ఎంఆర్ఎఐ పిలుపు మేరకు మెడికల్ రిప్స్ దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మె బుధవారం విశాఖ నగరంలో ప్రారంభమైంది. దీనిలో భాగంగా మెడికల్ రిప్స్ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేల్స్ ఆధారిత వేధింపులు, క్రమశిక్షణ చర్యలు ఆపాలన్నారు. అత్యవసర, నిత్యవసర మందులను ప్రభుత్వ ఆసుపత్రిలో పేదవారికి ఉచితంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగ మందుల కంపెనీలైన హెచ్ఎల్ లాంటి కంపెనీలను పునరుద్ధరించాలని కోరారు.

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మెడికల్ రిప్స్

మందులు, మందుల పరికరాలపై జిఎస్‌టిని ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు సంజయ్ కుమార్, జాతీయ కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, కె.కిరణ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రజా వ్యతిరేక పాలనపై 'వేటగాడు'

- నేడు ఆడియో విడుదల

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనకు వ్యతిరేకంగా అతని జన్మదినం రోజున తాము రూపొందించిన వేటగాడు ఆడియో సీడీ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే వైసిపి ఖాళీ అవడం ఖాయం అన్నారు. జగన్ వైఖరి అతని పార్టీ సభ్యులకే నచ్చడం లేదన్నారు. వైసిపిలో వలసలు ప్రారంభమయ్యాయన్నారు. రాజధాని అమరావతిని కాదని, మూడు రాజధానులు అంటూ కొత్త రాజకీయానికి తెరతీసిన జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ఓటమి బెంగ పట్టుకుందన్నారు. చివరికి మూడు రాజధానులు అంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ.. ఇదిగో విశాఖపట్నం వస్తున్న.. అదిగో విశాఖపట్నం వస్తున్న.. అంటూ జగన్ కాలక్షేపం చేస్తున్నారన్నారు. చివరకు విశాఖ వాసులకు తన ముఖం చూపించలేక పుట్టినరోజు వేళ విశాఖ నగరంలో కాకుండా చింతపల్లికి వెళ్లి అక్కడ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

టిడిపి యువనేత నారా లోకేష్ చేపడుతున్న యువగళానికి వస్తున్న స్పందనే భవిష్యత్తులో తెలుగుదేశం, జనసేన కూటమి ఘన విజయానికి నిదర్శనమన్నారు. జగన్ కొనసాగించిన దుష్ట పాలనకు వ్యతిరేకంగానే తాను వేటగాడు పేరిట ఆడియోను జగన్ పుట్టినరోజైన ఈ నెల 21న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

మున్సిపల్ వర్కర్ల సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు ఈ నెల 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగనున్నారని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి.వెంకట రెడ్డి, అధ్యక్షులు టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు తెలిపారు. బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద వారు మీడియాతో మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చెయ్యాలని, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్, క్లాప్ డ్రైవర్లకు రూ.18500 జీతం ఇవ్వాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని సమ్మెకు దిగుతున్నట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

లూక్స్‌లో ఆక్యుపంక్చర్ శిబిరం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎండాడలోని డాక్టర్ లూక్స్ యోగా వెల్‌నెస్ సెంటర్‌లో ఉచిత ఆక్యుపంక్చర్, నేచారోపతి శిబిరం నిర్వహించారు. హైదరాబాద్ కాస్మిక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంక్చర్ సంస్థకు చెందిన ఆక్యుపంక్చర్ వైద్యులు, సెంటర్ ఫర్ యోగా వెల్నెస్ సంస్థకు చెందిన యోగా గురువు కొండా శ్రీధర్ పాల్గొన్నారు. మెడ, తల, నడుము, కీళ్ళు, మడము, సయాటికా, స్పోండిలైటిస్, బీపీ, షుగర్ తదితర దీర్ఘకాలిక రోగులు పరీక్షలు చేయించుకున్నారు.

జగన్ జన్మదిన వేడుకలు

ఎంవిపి.కాలనీ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని వైసిపి విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జి రెల్ల జానకిరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల నిషేక్ అధ్వర్యంలో బుధవారం ఉదయం ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT VIZIANAGARAM.
F.D.I.A. 5/2023 :: O.S. 131/2012

Between:
Smt. Valle Adeyyamma ....Petitioner/ Plaintiff
And:
Pinninti Padmanabham and others
......Respondents/ Defendants
To
R-8: S.A.N. Raju, Sai Satya Township India (P) Ltd., RAM's Plaza, Behind Sree Kanya Theater, Railway New Colony, Visakhapatnam.

NOTICE

Take notice that the petitioner/plaintiff filed the above petition for passing Final Decree in terms of the Preliminary decree dated 20-07-2018 passed by the Senior Civil Judge, Vizianagaram directing to partition the plaint schedule properties in 4 equal share and one such share to the petitioner in which you are the 8th respondent and the said petition stands posted to 29-12-2023 for notice to you. If you got any objection in the above petition you can appear in person or through an advocate and file your objections if any on **29-12-2023 at 10-30 A.M** in the above Court.

L.SATYANARAYANA.
Advocate for the Petitioner
Plot No.25, D.No.20-18/1-25,
Sainath Colony,
Near M.R.College Stadium,
VIZIANAGARAM-535002

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
E.A.14/2023 in E.P.39/2023 in O.S.83/2013

Between:
1) Sri Kothakota Gopal Rao
2) Sri Kothakota Venkata Ramana
…Petitioners/D.Hrs
And
Sri Boina Ram Dev Rao & others
…Respondents/J.Drs

NOTICE

To,
Respondent No.1/J.Dr No.1:
Sri Boina Ram Dev Rao,
S/o. Late Venkata Narasimham,
Kirana Business, R/at D.No.51-3-5,
Nakkavanipalem, Visakhapatnam.
Respondent No.2/J.Dr No.2:
Smt. Voona Chandravathi,
W/o. Late Nageswara Rao, R/at
D.No.53-20-30/1, KRM Colony,
Visakhapatnam.
Respondent No.3/J.Dr No.3:
Sri Ladi Balaram, S/o. Seetharama Swamy, R/at D.No.1-66-2, Sector-III, MVP Colony, Visakhapatnam.
Respondent No.4/J.Dr No.4:
Sri G. Srinivasa Rao, S/o. late Venkata Rao, R/at Net Express Crescent Towers, Seethammadhara, Visakhapatnam.
Respondent No.5/J.Dr No.5:
Sri Erukola Kameswara Rao,
Pan Shop, Besides Crescent Towers,
Seethammadhara, Visakhapatnam.

Take notice that the above-named Petitioners/D.Hrs have filed the above EA against you and others to order Police Aid to enable the Ameena to execute the warrant by vacating the premises by the inmates and to hand over the vacant possess to petitioners/D.Hrs. You are hereby summoned to appear before the Hon'ble Court in person or through by a pleader duly instructed and able to answer all material questions relating to the above E.A on **23-01-2024** at **10:30 A.M.** In default of your appearance on that day the E.A will be heard and determined in your absence basing on the material available on record

U.S.V. PRASAD, P. SUKUMAR RAO, Advocates
Dondaparthy Bazaar Road, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
E.A.15/2023 in E.P.39/2023 in O.S.83/2013

Between:
1) Sri Kothakota Gopal Rao
2) Sri Kothakota Venkata Ramana
…Petitioners/D.Hrs
And
Sri Boina Ram Dev Rao & others
…Respondents/J.Drs

NOTICE

To,
Respondent No.1/J.Dr No.1:
Sri Boina Ram Dev Rao,
S/o. Late Venkata Narasimham,
Kirana Business, R/at D.No.51-3-5,
Nakkavanipalem, Visakhapatnam.
Respondent No.2/J.Dr No.2:
Smt. Voona Chandravathi,
W/o. Late Nageswara Rao, R/at
D.No.53-20-30/1, KRM Colony,
Visakhapatnam.
Respondent No.3/J.Dr No.3:
Sri Ladi Balaram, S/o. Seetharama Swamy, R/at D.No.1-66-2, Sector-III, MVP Colony, Visakhapatnam.
Respondent No.4/J.Dr No.4:
Sri G. Srinivasa Rao, S/o. late Venkata Rao, R/at Net Express Crescent Towers, Seethammadhara, Visakhapatnam.
Respondent No.5/J.Dr No.5:
Sri Erukola Kameswara Rao,
Pan Shop, Besides Crescent Towers,
Seethammadhara, Visakhapatnam.

Take notice that the above-named Petitioners/D.Hrs have filed the above EA against you and others to order Break Open the schedule premises to enable the Ameena to execute the warrant by vacating the premises by the inmates and to hand over the vacant possess to petitioners/D.Hrs. You are hereby summoned to appear before the Hon'ble Court in person or through by a pleader duly instructed and able to answer all material questions relating to the above E.A on **23-01-2024** at **10:30 A.M.** In default of your appearance on that day the E.A will be heard and determined in your absence basing on the material available on record.

U.S.V. PRASAD, P. SUKUMAR RAO, Advocates
Dondaparthy Bazaar Road, Visakhapatnam.

నేడు సీడాప్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఏర్పాట్లు పరిశీలిస్తున్న శ్రీధర్‌రెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి- సీతమ్మధార: సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్), దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్ యోజన(డిడియూ-జికె.వై) ద్వారా శిక్షణ పొందిన, బహుళ జాతి కంపెనీల్లో ఉన్నత ఉద్యోగాలు పొందిన పూర్వవిద్యార్థులతో గురువారం చిల్డ్రన్ థియేటర్ వద్ద సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఏపీ స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. తెలిపారు. సీడాప్ చైర్మన్ ఎస్.శ్యామ్ ప్రసాద్‌రెడ్డితో కలిసి వుడా చిల్డ్రన్ థియేటర్స్ వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 31 రంగాల్లో 66,125 మంది శిక్షణ పొందితే 44,749 మంది వివిధ రంగాల్లో స్థిరపడ్డారన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17,242 మంది శిక్షణ పొందితే 13,681 మంది 24 రంగాల్లో స్థిరపడ్డారన్నారు. కార్యక్రమంలో సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ ఎం.విజయకుమార్, విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు కె.కల్యాణి, ఎస్.రమణమూర్తి, మార్టిన్ లూధర్, ప్రాజెక్ట్ నిర్వాహక ఏజెన్సీలు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నరవ విశాఖ ఇంజినీరింగ్ కాలేజీలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి- వేపగుంట/పెందుర్తి : నరవలోని విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎయు కెమిస్ట్రీ విభాగంఅసిస్టెంట్ ప్రొఫెసర్ బి. కిషోర్, ఫాస్టర్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి ప్రబోధించిన మహనీయుడు జీసస్ అని కొనియాడారు ప్రిన్సిపల్ శ్రీధర్ పట్నాయక్ మాట్లాడుతూ పం డగలతో మతసామరస్యం వెల్లివిరుస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రీవెన్స్ ఉమెన్స్ కోఆర్డినేటర్ ఉమేనా, జివి.గణేష్, భార్గవ్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు

భూములకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి -అనంతగిరి: తమ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అక్రమంగా వెబ్‌ల్యాండ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జాకు పాల్పడ్డారని గిరిజన రైతులు అర్ధ నగ్నంగా మోకాళ్ళపై చేతులు జోడించి వినూత్న రీతిలో దీక్ష చేపట్టారు. మండలంలోని నాన్ షెడ్యూల్ పంచాయితీ పరిధి రొంపల్లి చిన్నకోనెల, బూరిగ, గ్రామాలకు చెందిన రైతులు వినూత్న రీతిలో బుధవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు భూరిగ పెంటయ్య, కె.సింహాచలం ఎస్.సన్యాసిరావు మాట్లాడుతూ, తాత ముత్తాతల కాలం నుండి సాగులో ఉన్న తమ భూములను మైదాన ప్రాంతాలకు చెందిన కొంతమంది భూస్వాములు కన్ను వేసి కబ్జాకు పాల్పడ్డారన్నారు. సర్వే నెంబర్ 1 నుండి 7 వరకు ఉన్న భూమి 80 ఎకరాలు రెండు గ్రామాలకు చెందిన 60 కుటుంబాలు వ్యవసాయ పంటలు పండించుకుంటూ జీవనాధారం కొనసాగిస్తున్నామని తెలిపారు. తమకు ఎటువంటి సమాచారం లేకుండా రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై 2020 సంవత్సరంలో రిజిస్ట్రేషన్లు చేపట్టారని, దీనిపై సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ఆర్ఆర్ కేసు నమోదు చేశారన్నారు. దీనికి విరుద్ధంగా భూ స్వాములు పేరిట ఆన్లైన్ కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టారని ప్రశ్నించారు. అల్లూరి జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి స్పందించి చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు

జీవాలు పెంపకందారుల సహకార సొసైటీలు / నిధుల దారి మళ్లింపు దుర్మార్గం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఎన్‌సిడిసి ద్వారా గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల కోసమని రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు : కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.88 కోట్ల నిధులను 8 నెలలు కావస్తున్నా సహకార సంఘాలకు కేటాయించకుండా ఇతర పథకాలకు మళ్ళించడం దుర్మార్గమనిగొర్రెల, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంటా శ్రీరామ్ అన్నారు. వెంటనే ఆ నిధులను గొర్రెల పెంపకం దార్ల సహకార సంఘాలకు విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

బుధవారం హనుమంతువాక సమీపంలో గల గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో శ్రీరామ్ మాట్లాడుతూ జీవాలకు ఏడాదికి నాలుగుసార్లు నాణ్యమైన డివార్మింగ్ మందులు, ఇతర టీకాలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకల పెంపకందారులందరికీ 50శాతం సబ్సిడీతో రూ.5 లక్షలు రుణం ఇవ్వాలని కోరారు.పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి

సమావేశంలో మాట్లాడుతున్న గంటా శ్రీరామ్

.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలనీన అధికారంలోకి వచ్చిన తరువాత మరిచిపోయారని మండిపడ్డారు.. ఆర్‌బికెలకు రూ 10 వేలు ఇవ్వాలని, గొర్రెలు, మేకలు రాత్రి బసలకు 90శాతం సబ్సిడీతో ఉపాధి హామీ నిధులతో షెడ్లు నిర్మించాలని, 50 ఏళ్ళ నిండిన పెంపకందారులకు పింఛను అందించాలని, గొర్రెల, మేకల ప్రాథమిక సహకార సంఘాలకు జిఒలు 559, 1016 ప్రకారం ఐదు నుంచి 25 ఎకరాల స్థలం కేటాయించాలన్నారు.

ఆలోచింపజేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

ప్రదర్శనలో నమూనాలను తిలకిస్తున్న ఎంపిపి వాసురాజు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్ లో బుధవారం జరిగిన మండలస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఆలోచింప జేసేదిగా ఉంది. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పలు నమూనాలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్యనారాయణ రాజు (వాసురాజు) ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ తరహా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంత గానో దోహద పడతాయన్నారు.కార్యక్రమంలో ఎంఇఒలు ఎం శివరాణి, జయప్రద, ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ ఎల్ సుధాకర్, ఎంపిటిసి సభ్యులు చెల్లూరి నగేష్‌బాబు పాల్గొన్నారు. వ్యక్తిగత, గ్రూపులుగా విద్యార్థులు రూపొందించిన సైన్స్ నమూనాలాలో ఉత్తమమైన వాటిని ఎంపికచేసి బహుమతులను అందజేశారు.

పద్మనాభం: విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొనగడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను, మంచి అనుభవాలు పెంపొందించుకోవచ్చని ఎంపిపి కె.రాంబాబు అన్నారు. బుధవారం మద్ది జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మండలంలోని ఎనిమిది జెడ్‌పిహెచ్‌ఎస్, రెండు ఎంపియుపిపాఠశాలలు, ఒక కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులు 44 వైజ్ఞానిక ప్రదర్శనల నమూనాలను ప్రదర్శించారు. ఆహూతులకు వాటిని గురించి వివరించారు. జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, ఎంఇఒలు, పలు పాఠశాల హెచ్ఎంలు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొని ప్రదర్శనలు తిలకించారు..

పద్మనాభంలో బహుమతులు అందజేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

విశాఖలో అణు పరిశోధనా కేంద్రం

గీతంలో భారత అణుశక్తి విభాగం 67వ వార్షిక సమావేశాల్లో బార్క్ ఫిజిక్స్ డైరెక్టర్ యూసుఫ్

వార్షికోత్సవాలను ప్రారంభిస్తున్న డాక్టర్ యూసుఫ్

ప్రజాశక్తి- మధురవాడ : విశాఖలో దేశంలోనే అతి పెద్దదైన బార్క్ అణు పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పనున్నట్లు బార్క్ ఫిజిక్స్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌ఎమ్.యూసఫ్ అన్నారు. బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో భారత అణుశక్తి విభాగానికి అనుబంధంగా గల బోర్డు ఆఫ్ రీసెర్చి ఇన్ న్యూక్లియర్ సైన్సెస్ ఆధ్వర్యంలో సాలిడ్ స్టేట్ ఫిజిక్స్‌పై నిర్వహించిన 67వ వార్షిక సమావేశాలను ప్రారంభించారు.. వందలాది మంది అణుశాస్త్ర పరిశోధకులు పాల్గొన్న సమావేశంలో డాక్టర్ యూసుఫ్ మాట్లాడుతూ విశాఖలో నెలకొల్పనున్న బార్క్ ఆటమిక్ రీసెర్చి సెంటర్ ద్వారా క్వాంటం ఫొటోనిక్స్ వంటి అంశాలపై అధ్యయనాలు చేస్తామన్నారు. విశాఖలోని పరిశోధన సంస్థలకు, గీతం వంటి విద్యాలయాలకు మేధోసహకారాన్ని అందిస్తూ మెరుగైన పరిశోధనలను బార్క్ సెంటర్ ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. బార్క్ ఆస్ట్రో ఫిజికల్ సైన్సెస్ విభాగం లడాఖ్‌లో నెలకొల్పిన అట్మాస్ఫియరిక్ టెలిస్కోప్ ద్వారా జరుగుతున్న పరిశోధనలను వివరించారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ, భౌతిక, రసాయన, జీవశాస్త్రాల మధ్య అంతర్విభాగ పరిశోధనలు చేపట్టాలని సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బెంగుళూరు ప్రాంగణంలో సైన్స్ పార్క్‌ను నెలకొల్పుతున్నామని, హైదరాబాద్ ప్రాంగణంలో ఔషధ పరిశోధనల కేంద్రం ఏర్పాటు కానుందన్నారు.. గీతం విశాఖ ప్రాంగణంలో మూర్తి పరిశోధన కేంద్రం బార్క్, మెడ్‌టెక్ జోన్ వంటి సంస్థలతో కలిసి ముందుకు నడవడానికి సిద్ధంగా ఉందన్నారు. భౌతిక శాస్త్ర కోణం నుంచి జీవ శాస్త్రాలను పరిశోధించాలని నూతన ఆవిష్కరణలను వెలుగులోకి తేవాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెఎస్.కృష్ణ మాట్లాడుతూ సైన్స్ పరిశోధనలు ద్వారా నూతన విజ్ఞాన శాస్త్రాలు ఆవిర్భవిస్తున్నాయన్నారు. సాలిడ్ స్టేట్ ఫిజిక్స్ ద్వారా భౌతిక శాస్త్రంలో నూతన విభాగాలను వివరించారు. సదస్సు కన్వీనర్లు డాక్టర్ ఎల్‌ఎమ్.పంత్, డాక్టర్ జి.రవికుమార్ మాట్లాడారు. సదస్సు కార్యదర్శి డాక్టర్ మోహిత్ త్యాగి, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతిక శాస్త్ర విభాగం అధిపతి చైతన్య వర్మ సదస్సులో చర్చించే అంశాలను వివరించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఏసి ఏర్పాటు

ప్రజాశక్తి -భీమునిపట్నం : సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మండల జెఏసి ఏర్పాటైంది. బుధవారం స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం వద్ద జెఏసి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జివి శివదయాళ్, ఉపాధ్యక్షులుగా జె సైదిరాజు, ప్రధాన కార్యదర్శులుగా ఆర్ అనంతలక్ష్మి, జిఇ మేరీగోల్డ్, సభ్యులుగా టి నరసింగరావు, సిహెచ్ దేవి, కె జియాకుమారి, కుమారి, గౌరవాధ్యక్షులుగా ఎం అప్పలకొండలను ఎన్నుకున్నారు. సమస్యల పరిష్కారానికి జరుగుతున్న సమ్మె పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని జెఏసి నూతన కార్యవర్గం నిర్ణయించింది

వైసిపి ఎమ్మెల్యే గెలుపు బాధ్యత నాదే!

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికిచ్చినా గెలిపించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక టిఎన్ఆర్ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, రెండు రోజుల క్రితం తాను, తన ఇద్దరు కుమారులతో సిఎం జగన్‌ను కలిశానన్నారు. ఈ సందర్భంగా సర్వేల ఆధారంగా టిక్కెట్లు కేటాయింపు ఉంటుందని, ముందు పార్టీని బతికించాలని, తర్వాత మిగతావి తాను చూసుకుంటానని సిఎం జగన్ సూచించారన్నారు. ముఖ్యమంత్రి సూచన మేరకు ఎమ్మెల్యే ఎవరైనా తాను వారి గెలుపునకు కృషిచేస్తానన్నారు. ఎన్నికల ముందు వరకు ప్రస్తుతమున్న అభ్యర్థులు ఖరారు కాదన్న విషయాన్ని సిఎం జగన్ తెలిపారన్నారు. నియోజకవర్గంలో త్వరలో భారీఎత్తున అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకుటి చందు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి- సీతమ్మధార: ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయ ప్రాంగణంలో సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజు నేతృత్వంలో, వైసిపి మహిళా విభాగానికి చెందిన 24వ వార్డు కార్పొరేటరుసాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు మ్యూజికల్ ఛైర్, కబడ్డీ, ఇతరత్రా ఆటల పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన కెకె.రాజు మాట్లాడుతూ,తన జన్మదినాన్నిసేవా కార్యక్రమాలతో నిర్వహించాలన్న సిఎం జగన్ ఆదేశాల మేరకు మహిళలకు వివిధ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్‌లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు సారిపల్లి గోవింద్, ఉష్శశ్రీ, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కెవియన్ శశికళ, వైసిపి మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, వార్డు ఇన్‌ఛార్జి పీలా వెంకటలక్ష్మి, నీలి రవి పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే అప్పన్నకు నివాళి

ప్రజాశక్తి గాజువాక : మాజీ ఎమ్మెల్యే అప్పన్న సేవలు మరువలేనివని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. బుధవారం అప్పన్న కాలనీ సెంటర్ వద్ద పెందుర్తి మొదటి ఎమ్మెల్యే అప్పన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్నాథ్, గుడివాడ అప్పల రామ్మూర్తి పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా వార్డుల అభివృద్ధి

శంకుస్థాపన చేస్తున్న మేయర్ హరివెంకటకుమారి

ప్రజాశక్తి-ఆరిలోవ : జివిఎంసి నిధులు రూ.48 లక్షలతో 11వ వార్డు బాలాజీనగర్‌లో ప్రధాన కాలువలు, రాజీవ్‌నగర్, స్వామి వివేకానందనగర్‌లో బిటి రోడ్డు నిర్మాణం పనులకు బుధవారం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శంకుస్థాపన చేసారు. నగరంలోని అన్ని వార్డులను ఆదర్శనీయంగా తీర్చిదిద్దాలన్న సీఎం జగన్ ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నట్లు మేయర్ వెల్లడించారు. కార్యక్రమంలో జివిఎంసి అధికారులు, గ్రామ సంఘం నాయకులు పాల్గొన్నారు.

న్యూఢిల్లీలో రిపబ్లిక్ డే పరేడ్‌కు
నిర్మల నృత్య నికేతన్ విద్యార్థులు

రిపబ్లిక్‌డే పరేడ్‌కు ఎంపికైన విద్యార్థులు

ప్రజాశక్తి- పెందుర్తి : వచ్చేనెల 26న న్యూఢిల్లీలో 2024 గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌లో సాంస్కృతిక ప్రదర్శనలకు జివిఎంసి 97వ వార్డు, చినముషిడివాడ శ్రీ నిర్మల నృత్యనికేతన్‌కు చెందిన ఆరుగురు విద్యార్థినులకు ఆహ్వానం అందిందని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.విజయజ్యోతి తెలిపారు. పరేడ్‌లో పాల్గొనే ముందు నెలరోజులపాటు శిక్షణలో పాల్గొనేందుకు ఈ నెల 25న సీనియర్ నర్తకి, ప్రతిష్టాత్మక ఇందిరాగాంధీ నేషనల్ ఎన్ఎస్ఎస్ అవార్డు 2015 గ్రహీత ఇంద్రజ సుంకు నేతృత్వంలో వందేభారత్ పోటీలలో తుది విజేతలుగా నిల్చిన శర్వాణిదేవి, కళ్యాణి, పూర్వజ రెడ్డి, పూజిత రెడ్డి, కార్తీక, చిరుమేఘన బయలుదేరి ఢిల్లీ వెళ్ళనున్నట్లు తెలిపారు. నెలరోజులపాటు ఢిల్లీలోనే పూర్తిస్థాయి శిక్షణ పొంది, అనంతరం జనవరి 26న రిపబ్లిక్‌డే పరేడ్‌లో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపల్ విజయజ్యోతి వెల్లడించారు. ఏటా తమ పాఠశాల నుంచి రిపబ్లిక్‌డే పరేడ్‌లో పాల్గొనేందుకు ఒక్కరికి మాత్రమే అవకాశం ఉండేదని, ఈ ఏడాది ఆరుగురు విద్యార్థులకు ఆహ్వానం అందడంపై హర్షం వ్యక్తం చేశారు.

అవార్డు గ్రహీత భాగ్యలక్ష్మికి అభినందన

భాగ్యలక్ష్మిని అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ

ప్రజాశక్తి -ములగాడ : స్త్రీ వన్ ఇండియా స్వచ్ఛందసంస్థ జీవన సాఫల్య పురస్కారాన్ని స్వీకరించిన ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఐపిఎస్. భాగ్యలక్ష్మిని బుధవారం సెయింట్ ఆన్స్ కళాశాలలో అభినందించి, సత్కరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి మాట్లాడుతూ, తమ సంస్థలో పనిచేసే భాగ్యలక్ష్మికి అవార్డు దక్కడం గర్వకారణమన్నారు. కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా మాట్లాడుతూ, విద్య, యువజన వ్యవహారాల్లో విశేష కృషి చేస్తున్న భాగ్యలక్ష్మి ఈ అవార్డుకు అన్నివిధాలా అర్హురాలన్నారు. కార్యక్రమంలో సిస్టర్స్ ఎల్సీ, జయశీల, జానీస్, రుసు, జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాంఅధికారి వై.అనసూయా దేవి, పూర్వ విద్యార్థినుల సంఘం ప్రతినిధి ముస్తారి బేగం పాల్గొన్నారు

ఉత్సాహంగా బాక్సింగ్ పోటీలు

ప్రజాశక్తి -సీతమ్మధార : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఎపి మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైఎంసిఎ వద్ద నిర్వహిస్తున్న సిఎం కప్ బాక్సింగ్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పాల్గొని, రెండోరోజు పోటీలను ప్రారంభించారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులతో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో తనను ఆహ్వానించడంపై ఆనందం వ్యక్తం చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, విజేతలను అభినందించారు. ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎస్ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్, మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే జగన్ జన్మదిన వేడుకల్లో విజేతలకు బహుమతులను అందజేస్తామన్నారు. వైసిపి నేతలు గణేష్, సునీల్, అమ్మోరు, పలువురు క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

సమస్యలపై పెన్షనర్ల నిరసనలు

విశాఖపట్నం, తగరపువలసలలో ర్యాలీలు, రాస్తారోకోలు

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పెన్షనర్ల రాస్తారోకో

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఇపిఎస్ 95 పెన్షనర్ల కనీస పెన్షన్ రూ.9 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ బుధవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఎపిఆర్‌పిఎ) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్, అధ్యక్షులు కె.సుధాకరరావు మాట్లాడుతూ 95 పెన్షనర్లకు డిఎ అమలు చేయాలని, ఉచిత వైద్య సౌకర్యం అందించాలని కోరారు. అందరికీ హయ్యర్ పెన్షన్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కెపి.కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వై.అప్పారావు, రాంప్రభు, సూర్యచంద్రరావు, కోశాధికారి రంగా, మూర్తి, ఎస్.చలపతిరావు, బివివి.రమణ, మోహనరావు, ఎన్.రామలింగేశ్వరరావు, వై.శ్రీనివాసరావు, పి.భాస్కరరావు, డి.సుబ్బరాజు పాల్గొన్నారు.

తగరపువలస : పెన్షనర్ల సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా బుధవారం తగరపువలస జంక్షన్‌లో చిట్టివలస ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యాన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగాసంఘం అధ్యక్ష, కార్యదర్శులు అల్లు బాబూరావు, దామోదర బాబాజీ మాట్లాడుతూ, కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలని, రైల్వే టిక్కెట్ల రాయితీ పునరుద్ధరించాలని, ఇఎస్ఐ వైద్య సదుపాయం కల్పించాలని, కరువు భత్యం ప్రకటించాలని డిమాండ్ చేశారు. పింఛనుదారుల సమస్యలపై కేంద్రప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తగు చర్యలు చేపట్టాలని, లేకుంటే దశల వారీగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు.

తగరపువలసలో రాస్తారోకో నిర్వహిస్తున్న పెన్షనర్లు

పౌరాణిక నాటక కళాకారుడు రమణ మృతి

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి రెండో వార్డు, కుమ్మరి వీధికి చెందిన ప్రముఖ పౌరాణిక నాటక కళాకారుడు ఎ రమణ వయోభారంతో పాటు అనారోగ్యానికి గురై మంగళవారం రాత్రి ఇంటి వద్దనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రమణ మృతిపై శ్రీ ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి ఉప్పాడ అప్పారావు బుధవారం ప్రకటనలో ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రమణ మరణం కళా రంగానికి తీరని లోటన్నారు. చిట్టివలస కళాభారతి ఔత్సాహిక కళాకారుల సంఘం అధ్యక్షులు అల్లు బాబూరావు, ప్రధాన కార్యదర్శి ఎం సత్యారావు, సభ్యులు ఆర్ అప్పన్న, కనకల ఎర్రిబాబు, తోటయ్య తదితరులు రమణ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు

కృష్ణానగర్‌లో డ్రెయినేజీ నిర్మాణానికి శంకుస్థాపన

'ప్రజాశక్తి' కథనానికి స్పందించిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్

రెండున్నరేళ్ల తర్వాత పనుల్లో కదలికపై స్థానికుల హర్షం

ప్రజాశక్తి- వేపగుంట : జివిఎంసి 94వ వార్డు కృష్ణానగర్‌లోని మూడుగుళ్ల వీధిలో డ్రెయినేజీ నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు బుధవారం శంకుస్థాపన చేశారు. రెండున్నరేళ్ల క్రితమే నిధులు మంజూరైనా, పనులు చేపట్టకపోవడంతో మురుగునీరు, దుర్గంధంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 12న ప్రజాశక్తిలో 'నిధులు మంజూరైనా నిర్మాణ పనుల్లో జాప్యం' శీర్షికతో ప్రజాశక్తిలో వెలుగులోకి తేవడంతో స్థానిక ఎమ్మెల్యే, అదీప్‌రాజ్ స్పందించారు. నిధులు మంజూరై రెండున్నరేళ్లు దాటిపోవడంతో దానిపై పరిశీలన జరిపి, నిధులింకా ఉండడంతో దీనికి సంబంధించిన పనులకు శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజాశక్తి కథనంతో ఎట్టకేలకు పనులు ప్రారంభించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

విశాఖలో న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

దీక్షాశిబిరంలో నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : రాజ్యాంగ విరుద్ధమైన భూహక్కు చట్టాన్ని రాష్ట్రప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని విశాఖపట్నం న్యాయవాదుల సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రం అమల్లోకి తెచ్చిన భూహక్కు చట్టాన్ని నిరసిస్తూ, బుధవారం నగరంలో సిఎంఆర్‌కు ఎదురుగా ఉన్న తెలుగు తల్లి విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న సన్నకారు రైతులతోపాటు, పట్టణ ప్రాంతాల్లో స్థిరాస్తులు కలిగి ఉన్న వారి హక్కులకు భంగం కలిగించేలా ఉన్న భూహక్కు చట్టం వల్ల రైతులకే కాకుండా న్యాయవాదులు, ఇతర అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ, భూహక్కు చట్టాన్ని రద్దు చేసేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన న్యాయ నిపుణత లేని స్పెషలాఫీసర్ కోర్టుల వల్ల స్థిరాస్తులపై హక్కుల నిర్ధారణ సాధ్యం కాదని, అదే విఫలమైతే మున్ముందు భూవివాదాలు మరింత ఎక్కువై శాంతిభద్రతలకు భంగం వాటిల్లే పరిస్థితులు ఉత్పన్నమౌతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బేషరతుగా భూహక్కు చట్టాన్ని ఉపసంహరించుకోవాలని న్యాయవాదులంతా ముక్తకంఠం తో నినదించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జెవివి రాఘవేంద్రరావు, పలక శ్రీనివాసరావు, న్యాయవాదుల సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీదేవి, మోహన్‌నాయుడు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

గాజువాక : రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని డిమాండ్‌తో గాజువాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కోర్టు ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కెవి. స్వామి మాట్లాడుతూ, భూహక్కు చట్టాన్ని రద్దు చేసేవరకు న్యాయవాదులందరూ కోర్టు విధులను బహిష్కరించి నిరసన చేపడతామన్నారు. నిరసనలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బివిఎం కృష్ణ, కోశాధికారి వల్లా శ్రీనివాసరావు, కార్యనిర్వాహక సభ్యులు బిటివి.ప్రసాద్, సత్యనారాయణ, గిల్బర్ట్, శ్యామల రావు, సీనియర్ న్యాయవాదులు జి.చిరంజీవి, ఓ.రత్నరాజు, రామారావు, పోతన రాంబాబు, విశ్వనాథ్ పాల్గొన్నారు.

మత్తు వ్యసనపరులకు 'న్యూ లైఫ్'

ప్రజాశక్తి- వేపగుంట : మత్తుకు బానిసై యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సీడ్ ఆర్గనైజేషన్, న్యూలైఫ్ సెంటర్ ఫర్ హెల్పింగ్ ప్రతినిధి జి.శ్రీకాశి అన్నారు. బుధవారం పెందుర్తి మండలం రాంపురంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసలైన వ్యక్తులకు ఆసరాగా ఉండేందుకు చిన్నముషిడివాడలో న్యూలైఫ్ సెంటర్ ఫర్ హెల్పింగ్ పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి 13ఏళ్లగా విజయవంతంగా నిర్వహిస్తూ, ఎందరికో కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వారిని మత్తు నుంచి విముక్తి కల్పించామన్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో నెలకు 15మందికి మాత్రమే సైకాలజిస్ట్, డాక్టర్ పర్యవేక్షణలో కౌన్సెలింగ్ ఇస్తున్నామని వెల్లడించారు. న్యూలైఫ్ సెంటర్ సేవలను వినియోగించు కోవాలని సూచించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న మేయర్, ఉత్తర సమన్వయకర్త రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార :జివిఎంసి 55వ వార్డు ధర్మానగర్, తిక్కవానిపాలెంలో రూ.73లక్షలతో సిసిరోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు ధర్మానగర్ రామాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ కెవియన్ శశికళ ఆధ్వర్యంలో నగర మేయర్ హరివెంకటకుమారి, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కె.కె రాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్మార్ట్‌సిటీ విశాఖను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అన్ని వార్డుల్లో ప్రజల సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ చర్యలకు ప్రజలు సహకరించి, చేదోడుగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇఇ మత్యరాజు, మచ్చిరాజు, డిఇఇ భరణి, ఎఇఇ చాణుక్య, వైసిపి వార్డు అధ్యక్షులు కెపి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, నాయకులు వై.సిద్ధార్ధ, గంగామహేష్, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, బద్రి, యం.డి గౌస్, కరుణ, నాగ, దివాకర్‌రెడ్డి, ధర్మేంద్రరెడ్డి పాల్గొన్నారు.

47వ వార్డులో...

జివిఎంసి 47వ వార్డు కప్పరాడ, పెద్ద కొత్తూరు, జగ్జీవన్‌నగర్, అరుంధతి నగర్‌లో రూ.1.34కోట్లతో సిసి రోడ్లు, డ్రెయినేజీ, గెడ్డలకు రిటైనింగ్ వాల్స్, అరుంధతి నగర్‌లో సామాజిక భవనం మరమ్మతు పనులకు జగ్జీవన్‌నగర్ వద్ద స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో నగర మేయర్ హరివెంకటకుమారి, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు శంకుస్థాపన చేశారు. 47వ వార్డు నేతలు గురునాథ్ సుకుమార్, విజయ్, సురేష్, రాఘవులు, రమేష్, కనకరాజు, లక్ష్మణ్, భోగేశ్వరరావు, హనుమంతరావు, నాగరాజు, హరి పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ప్రారంభం

విశాఖ, అనకాపల్లిల్లో ఆందోళనలు

అనకాపల్లి డిఇఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జేఏసీ ఆధ్వర్యాన బుధవారం నుంచి అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లారు. ఇందులో భాగంగా అనకాపల్లి డిఈఓ కార్యాలయం వద్ద నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేసి ఆందోళన చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షలోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, హెచ్ఆర్ పాలసీ, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. నాలుగు నెలల నుంచి అన్ని స్థాయిల్లోని అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు తమ సమస్యలు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే చివరి అస్త్రంగా సమ్మెలోకి వెళ్లడం జరిగిందని జెఎసి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పూడి వెంకట్రావు, అచ్యుత్ కృష్ణ, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, సూర్యారావు, సంతోష్, జిల్లా నలుమూల నుండి వందలాది మంది సమగ్ర శిక్ష వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

సిఐటియు, యుటిఎఫ్ మద్దతు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సిఐటియు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) అనకాపల్లి జిల్లా కమిటీలు సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. ఈ మేరకు సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ శంకర్రావు, జి.కోటేశ్వరరావు, కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి, అనకాపల్లి శాఖ కార్యదర్శి ప్రకాష్‌రావు ధర్నా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు పరిష్కారానికి చొరవ చూపి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయకపోవడంతో సమ్మెకు దిగాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

విశాఖ కలెక్టరేట్ : సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ విశాఖ జిల్లా కమిటీ (సిఐటియు) అధ్యక్షులు వి.పుండరీకాక్ష, కార్యదర్శి ఎల్.చైతన్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.గణపతిరావు డిమాండ్ చేశారు. జెఏసి ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం నుంచి సమ్మెకు దిగిన ఉద్యోగులు స్థానిక జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, అందరికీ మినిమం టైం స్కేల్, హెచ్ఆర్ఎ, డిఎ అమలు చేసి వేతనాలు పెంచాలని కోరారు. సంక్షేమ పథకాలను తమకు అమలు చేయాలని, వడ్డీ లేని బ్యాంకు రుణాలు ఇవ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు చైతన్య, గౌరి, శ్రీలత, యూనియన్ గౌరవాధ్యక్షురాలు పి.మణి పాల్గొన్నారు.

ఎమ్‌డి సన్యాసినాయుడును సత్కరిస్తున్న దృశ్యం

గోవాడ సుగర్స్ ఎమ్‌డికి అవార్డు

ప్రజాశక్తి-చోడవరం : ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యాన అనకాపల్లి ఆర్ఎఆర్ఎస్‌లో మంగళవారం జరిగిన 64వ కిసాన్ మేళా మహోత్సవంలో గోవాడ (చోడవరం) సహకార చక్కెర కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ వి.సన్యాసినాయుడుకు అవార్డు ప్రదానం చేశారు. గత 35 సంవత్సరాల్లో సుగర్ ఇండస్ట్రీలో వివిధ సంస్థలలో, వివిధ విభాగాల్లో చూపిన నైపుణ్యతకు 2023 సంవత్సరం ప్రతిషాత్మకమైన ఎంవి రాఘవేంద్రరావు మెమోరియల్ అవార్డు డైరెక్టర్ అఫ్ రీసెర్చ్, అవార్డును అందించారు. ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రతినిధి డాక్టర్ ఎల్.ప్రశాంతి చేతుల మీదుగా ఈ వార్డులను అందుకున్నారు. అలాగే గోవాడ సహకార చక్కెర కర్మగారానికి 2022-23 సీజనుకు కో-ఆపరేటివ్ రంగంలో అధిక రికవరీ సాధించినందుకు గాను మరో అవార్డు లభించింది. దీనిని ఎమ్‌డి వి.సన్యాసినాయుడు అందుకున్నారు. రెండు అవార్డులు దక్కడం పట్ల సుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులు ఎమ్‌డికి అభినందనలు తెలియజేశారు.

1వ తేదీనే జీతభత్యాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని, ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయి బుధవారం స్థానిక ఎన్టీఆర్ హాస్పిటల్‌లో మంత్రి గుడివాడ అమర్నాథ్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నబ్బాయ్ మాట్లాడుతూ పిఆర్సి అరియర్లు సుమారు 6246 కోట్లు, కొత్తగా మంజూరు చేసిన డిఏ అరియర్లు 2500 కోట్లు, పిఎఫ్ లోన్లు ఫైనల్ పేమెంట్లు 1000 కోట్లు, సరెండర్ లీవులు తదితర అరియర్లు 250 కోట్లు, ఎపిజిఎల్ఐ లోన్లు పిఎఫ్ ఫైనల్ పేమెంట్లు 330 కోట్లు, పిఆర్సి ముందు కాలం నాటి డిఏ ఎరియర్లు 1136 కోట్లు, మొత్తం 11,462 కోట్లు, ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలు ఉన్నాయని విజ్ఞప్తి చేశారు. దీనికి మంత్రి స్పందిస్తూ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిఎస్. ప్రకాష్ పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఆళ్ల నాగేశ్వరరావు సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జర్నలిస్టులను శ్రీ భోగ లింగేశ్వర ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, సభ్యులు కొణతాల కృష్ణంరాజు, వానపల్లి తాతయ్యలు తదితరులు బుధవారం ఆలయ ఆవరణలో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తున్న సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను కండువాలు కప్పి పండ్లతో సత్కరించారు.

ఘనంగా ఇంధన పొదుపు వారోత్సవాలు

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : మండలంలోని నాగులపల్లి గ్రామ జడ్పీహెచ్ స్కూల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు కసింకోట ఏపీ ఈపీడీసీఎల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన వనరులను పొదుపుగా వాడుకోవడం వలన వాటిని భావితరాలకు అందించడంతో పాటుగా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఏడిఈ నక్క సురేష్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏఈ గోపి, ఎల్ఐ మణికంఠ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యుత్ ఆదాపై అవగాహన కలిగించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

విద్యుత్తును పొదుపుగా వాడే చిట్కాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ ఆదా అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యుత్ వినియోగం పల్లెలలో కూడా వేగంగా విస్తరించినందున విద్యుత్ పొదుపు చేయడం, గృహోపకరణాల వినియోగంలో గ్రామీణ గృహిణులకు అవగాహన కల్పించాలన్నారు. లఘు పరిశ్రమలు, బోర్లు, వ్యవసాయ పరికరాలు, యంత్రాలను తక్కువ విద్యుత్తు ఖర్చు అయ్యేలా ఏ విధంగా వినియోగించాలో వివరించాలన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్యుత్ ప్రాముఖ్యతపై భవిష్యత్తు అవసరాలకు, మానవ మనుగడకు విద్యుత్ ఎంత అవసరమో తెలియజేయాలన్నారు. ఎస్ఈ మహేంద్రనాథ్ మాట్లాడుతూ విద్యుత్తు ఆదా చేసే బోర్లు యంత్రాలపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ సిజిఎం ఓ.సింహాద్రి అనకాపల్లి విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్, డిఈ సతీష్, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులకు జగనన్న విదేశీ విద్యా దీవెన

ప్రజాశక్తి -అనకాపల్లి

పేద విద్యార్థుల ఉన్నత విద్య చదువులకు ప్రభుత్వం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం అవకాశం కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులు విదేశాల్లో గల టాప్ 50 విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా ఇతర కోర్సులలో విద్యను అభ్యసించే వారికి శత శాతం ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన విద్యార్థులు అమెరికాలో (యూఎస్ఏ) కార్నర్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇన్ ఇంజినీరింగ్ మేనేజ్మెంట్ కోర్సు చదువుతున్న సుదీపకు (ఓబిసి) రూ.13,78,666. కజకిస్తాన్‌లో అల్ ఫరాబి నేషనల్ యూనివర్సిటీలో చదువుతున్న బొడ్డు దీన రాచెల్ (ఎస్‌సి)కు రూ.6,00,400 మొత్తం రూ.19,79,068 చెక్కును అందజేశారు. అదేవిధంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీకి తయారవుతున్న మొల్లి మధు, పోలి ప్రతాప్, గన్నంరాజు సత్య శివరాం రాజ వంశీ, కొరుప్రోలు సత్య సాయి రాజ్, అమలకంటి కృష్ణ వర్ధన్‌లకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున రూ.4 లక్షలు చెక్కును అందజేశారు.

ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో సీటీ స్కాన్ ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో అత్యాధునికమైన సీటీ స్కాన్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ మరొక వారం, పది రోజుల్లో అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ జిల్లా ఆస్పత్రిలో సీటీ స్కాన్ అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన అదాని ఫౌండేషన్ యాజమాన్యాన్ని సంప్రదించి సీటీ స్కాన్‌ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సుమారు 15, 16 మండలాలకు చెందిన రోగులు ఈ ఆసుపత్రికి వస్తుంటారని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి తెలియజేశారు. సీటీ స్కాన్ నిర్వహణకు సంబంధించిన వైద్యులను, సిబ్బందిని కూడా పూర్తిస్థాయిలో నియమిస్తున్నామన్నారు. సుమారు 12 కోట్ల రూపాయల వ్యయంతో 50 పడకలతో కూడిన క్రిటికల్ కేర్ వార్డును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులను వైద్య సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఏపీఐడబ్ల్యూఏ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ రామ్మూర్తి, రత్నకుమారి, డాక్టర్ విష్ణుమూర్తి, కొణతాల మురళీకృష్ణ, ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీనివాస్, సత్యదేవ్ ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ లక్ష్మీనరసింహారావు, మల్ల బుల్లిబాబు, జాజుల రమేష్ పాల్గొన్నారు.

సీటీ స్కాన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్

కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పరవాడ : ఎన్టీపీసీ సింహాద్రిలో డి.ఎం ప్లాంట్ విభాగంలో స్కిల్డ్ వర్కర్‌గా సుమారు 20 సంవత్సరాల పాటు పనిచేసిన భరిణికాన ఈశ్వరరావు అనారోగ్యం కారణంతో ఇటీవలే మృతి చెందగా, ఆయన కుటుంబానికి తోటి కార్మికులు ఆర్థిక సాయం అందించారు. పరవాడ మండలంలో పోలిపల్లి జంక్షన్‌లోని ఈశ్వరరావు ఇంటికి బుధవారం వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సుమారుగా 3 లక్షల 20వేల రూపాయలను సమకూర్చి ఈశ్వరరావు అమ్మ నాగమణి, భార్య లక్ష్మి పేరు మీద బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ నగదు సంబంధించిన వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోటి కార్మికులు, డిఎం.ప్లాంట్ ఉద్యోగులు, ఈశ్వరరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చియ్య పేట మండలం బంగారు మెట్ట గ్రామంలో బుధవారం కింజరపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు వ్యవసాయం పనులపై రైతులకు అవగాహన కల్పించారు. మినుము విత్తనాలు సూడోమొనస్‌తో విత్తన శుద్ధి చేయడం, దాని ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కింజరపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు కే.దుర్గా శ్రావణి, ఎ.మనీషా, కె.అనూష, టి.కావ్య, పి.లాస్య ప్రియ, పి కీర్తన పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఎఐఎస్ఎఫ్ ధర్నా

ప్రజాశక్తి- అనకాపల్లి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం చలో కలెక్టరేట్ నిర్వహించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిఆర్ఓ దయానిధికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.బాబ్జి, జీ.ఫణీంద్ర కుమార్ మాట్లాడారు.

మాట్లాడుతున్న ఆళ్ల నాగేశ్వరరావు

దాతల సహాయంతో ఆలయ అభివృద్ధి

ప్రజాశక్తి-అనకాపల్లి : దాతల నుంచి సేకరించే 20 లక్షల రూపాయలతో శ్రీభోగలింగేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అతి పురాతనమైన భోగలింగేశ్వర ఆలయంలో శాంతి మండప నిర్మాణం, చెప్పుల స్టాండు, పైప్ లైన్ తదితర పనులను త్వరితగతిన చేపట్టి శివరాత్రి నాటికి అత్యంత సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతామన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు, భక్తులకు ఆలయ ధర్మకర్తలి మండలి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు కొణతాల కృష్ణంరాజు, వానపల్లి తాతయ్యలు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు

ఎస్ఎస్ఎన్సియులో కార్మికురాలు ఈశ్వరమ్మ మృతి

-కుటుంబానికి పరిహారం చెల్లించాలని ఆందోళన

ప్రజాశక్తి-అచ్యుతాపురం/ రాంబిల్లి

ప్రత్యేక ఆర్థిక మండలిలోని ఎస్ఎస్ఎన్సియు పరిశ్రమలో విధులు నిర్వహిస్తూ మంగళవారం ప్రమాదవశాత్తు మేడ మీద నుండి పడి దిబ్బపాలెం గ్రామానికి చెందిన కక్కల ఈశ్వరమ్మ మృతి చెందింది. ఈశ్వరమ్మ కుటుంబానికి పరిహారం చెల్లించాలని ఆమె మృతదేహంతో పరిశ్రమ ఆవరణలో బంధువులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము మాట్లాడుతూ ఈ ప్రమాదానికి పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం ప్రధాన కారణమని తెలిపారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. కాంట్రాక్టర్ యాజమాన్యం కలిసి ఈశ్వరమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కశింకోట : మండలంలో కన్నూరుపాలెం గ్రామానికి చెందిన రుత్తల లాస్య (4) అంతు చిక్కని వ్యాధి లక్షణాలతో బాధ పడుతుంది. దీంతో చిన్నారి వైద్యం నిమిత్తం ఆమె తండ్రి శ్రీనుకు సర్పంచ్ సిరపరపు శివ రూ.5 వేలు, గ్రామ వాలీంటర్లు రూ.5వేలు, బొడ్డడ నాగేశ్రరావు రూ.3 వేలు వెరసి రూ.13వేలు నగదు బుధవారం ఆందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిరపరపు శివ, ఎంపిడిఓ రవి కుమార్, సెక్రెటరీ సత్యారావు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక చిన్న బజారు వీధి, అంబేద్కర్ కాలనీలో అభయాంజనేయ స్వామి ఆలయం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక అంబేద్కర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎర్రంశెట్టి వరప్రసాద్, సామాజిక కార్యకర్త వడ్డాది చక్రవర్తి తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్, సింగపల్లి శివ, వంకర చిట్టెమ్మ, వడ్డాది శ్రీనివాస్, సింగంపల్లి నాగేంద్ర, హనుమాన్ రావు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న వర ప్రసాద్ తదితరులు

మొన్న పెద్దేరు.. నేడు తాచేరు..

- పిల్లర్ కూలిపోయి కృంగిన బ్రిడ్జి
- చోడవరం-పాడేరు మార్గంలో నిలిచిన రాకపోకలు
- వరుస ఘటనలతో భయాందోళనలో వాహనచోదకులు, ప్రయాణికులు

ప్రజాశక్తి-వడ్డాది

ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లాలో ప్రధాన రహదారి బిఎన్ రోడ్డులో పదిహేను రోజుల వ్యవధిలో రెండు ప్రధాన వంతెనలు కూలిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మిచౌంగ్ తుఫాన్‌కి వడ్డాది వద్ద పెద్దేరు వంతెనతో పాటు పక్కనే నిర్మించిన కాజ్‌వే కూడా దెబ్బతినగా, తాజాగా బుధవారం వడ్డాది నుండి చోడవరం వెళ్లే మార్గంలో విజయరామరాజుపేట వద్ద తాచేరు వంతెన క్రుంగిపోయింది. ముందస్తు జాగ్రత్తగా అధికారులు ఈ వంతెనపై పూర్తిగా రాకపోకలు నిషేధించారు. దీంతో బుచ్చయ్యపేట, మాడుగుల, రావికమతం, పాడేరు ప్రాంతాల ప్రజలకు రవాణా కష్టాలు మొదలయ్యాయి. పాడేరు-చోడవరం మధ్య రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. విశాఖపట్నం నుండి చోడవరం మీదుగా పాడేరు ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇటు విశాఖ నుండి పాడేరు వచ్చే ఆర్టీసీ బస్సులను చోడవరం వరకు, అటు పాడేరు నుండి చోడవరం, విశాఖపట్నం వచ్చే బస్సును వడ్డాది కూడలి వరకు నడుపుతున్నారు. చోడవరం నుండి గౌరీపట్నం మీదుగా వడ్డాది వెంకటేశ్వరస్వామి ఆర్చి వరకు ఆటోల్లో వచ్చి అక్కడ నుండి వడ్డాది కూడలి వరకు నడిచి వచ్చి పాడేరు వెళ్లే బస్సులు ఎక్కుతున్నారు. పాడేరు నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వారు వడ్డాది ఆర్చి వరకు నడిచి వెళ్లి ఆటోల్లో చోడవరం వెళ్తున్నారు. ఇప్పటికే మిచౌంగ్ తుఫాన్ కారణంగా పెద్దేరు వంతెనతో పాటు పక్కనే నిర్మించిన కాజ్‌వే కూడా దెబ్బతిన్నడంతో నర్సీపట్నం నుండి చోడవరం వెళ్లవలసిన బస్సులను వడ్డాది ఆర్చి వరకు నడుపుతున్నారు. ఇప్పుడు తాచేరు బ్రిడ్జి కూలిపోవడంతో పాడేరు మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు కూడా తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి దాపురించింది. ఈ మార్గంలో ప్రధాన వంతెనలు కూలుతుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

కుంగిపోయిన తాచేరు బ్రిడ్జి

చెరుకు రైతులకు రవాణా కష్టాలు

ఈ బ్రిడ్జిలు దెబ్బతినడంతో రోలుగుంట, రావికమతం, బుచ్చయ్యపేట, మాడుగుల నాలుగు మండలాల చెరుకు రైతులకు రవాణా కష్టాలు వచ్చాయి. ఈనెల 15న గోవాడ సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ ప్రారంభించింది. ఈ నాలుగు మండలాల నుండి అధిక మొత్తంలో చెరుకు గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి సరఫరా చేస్తున్నారు.

మొన్న మిచౌంగ్ తుఫాన్‌కి దెబ్బతిన్న పెద్దేరు వంతెనకు వైసిపి బిసి సాధికార బస్సు యాత్ర పుణ్యమా అని మరమ్మతులు చేసి సిద్ధం చేశారు. దీంతో కొంచెం ఊపిరి పీల్చుకున్న చెరుకు రైతులు.., విజయరామరాజుపేట వద్ద తాచేరు వంతెన కూలిపోవడంతో మళ్లీ నిరాశకు గురయ్యారు. పండించిన చెరుకును ఎలా సరఫరా చేయాలోనని మథన పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించి ఈ నాలుగు మండలాలకు చెరుకు తరలించడానికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

బిఎన్ రోడ్డులో వంతెనలు కూలిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ఉత్తరాంధ్ర చర్చ వేదిక చోడవరం కన్వీనర్ అడపా నర్శింహమూర్తి ఆరోపించారు. బుధవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడారు. పెద్దేరు వంతెన కూలి మూడేళ్లు కావస్తున్నా శాశ్వత చర్యలు చేపట్టలేదన్నారు. ఇప్పుడు తాచేరు వంతెన కూలిపోవడంతో ప్రజలు రవాణా కష్టాలు మరింత పెరగనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలు నియంత్రించకపోతే భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

గతంలో కూలిపోయిన పెద్దేరు బ్రిడ్జి

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో ఈనెల 26 నుండి ఫిబ్రవరి 10 వరకు నిర్వహించే "ఆడుదాం-ఆంధ్ర" క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడ నుండి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో వంటి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, ప్రోత్సహించడంతోపాటు ప్రతిఒక్కరికీ ఆరోగ్యంపట్ల అవగాహన కలిగించేందుకు పోటీలు ఉపయోగపడతాయని చెప్పారు. ఆయా క్రీడా పోటీలకు సంబంధించిన కిట్లను కూడా ఇప్పటికే ఆయా కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అంతకుముందు తాడేపల్లి నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎ.హేమంత్, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీష రాణి, డిఎస్‌డిఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రవి, జెసి జాహ్నవి తదితరులు

ఆరోగ్యశ్రీ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- కశింకోట : వైద్య ఖర్చులు 25 లక్షల రూపాయలు వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను పేదలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. కశింకోటలో పంచాయతీ కార్యాలయంలో బుధవారం కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు మంత్రి అమర్నాథ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం మంది ఆరోగ్యశ్రీని వినియోగించుకుంటున్నారని, మరో ఐదు శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం వైద్య సదుపాయాలు కల్పిస్తోందని అమర్నాథ్ పేర్కొన్నారు. గతంలో 1000 రోగాలకు మాత్రమే ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స లభించేదని, ఇప్పుడు వీటిని 3500 కు పెంచినట్లు చెప్పారు. క్యాన్సర్ వ్యాధి నయం చేసుకోవడానికి గరిష్టంగా 30 లక్షల రూపాయలు ప్రభుత్వం సమకూరుస్తుందని చెప్పారు. కిడ్నీ, హార్ట్, లివర్ మార్పిడికి కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగ లక్ష్మీ గున్నయ్య నాయుడు, జెడ్పీటీసీ శ్రీ ధర్ రాజు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, సర్పంచ్ జయ రజినీ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : పేదవాడి ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు చెప్పారు. కొండకర్ల గ్రామంలో మంగళవారం నూతన ఆరోగ్యశ్రీ కార్డులను ఆయన చేతుల మీదుగా గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిసిడిసి మాజీ చైర్మన్ యు సుకుమార వర్మ, ఎంపీడీవో విజయలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకుడు కోన బుజ్జి, అధ్యక్షుడు దేశం శెట్టి శంకర్రావు, పి వాసురాజు, జడ్పిటిసి సభ్యుడు లాలం రాంబాబు, కోఆప్షన్ సభ్యుడు నర్మల కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి గొర్లి సూరిబాబు

రాష్ట్రంలో సంక్షేమ పాలన

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలో కుల మత వర్గ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో మరోసారి అవకాశం కల్పించాలని ఏపీఐడబ్ల్యూఎ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద పిలుపునిచ్చారు. మండలంలోని గోపాలపురం గ్రామ సచివాలయం దగ్గర బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించారు. వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల లక్ష్మి, వైసిపి నాయకులు కరణం సత్తిబాబు, గొర్లి తాతారావు, గొర్లి రమణ అప్పారావు, శానాపతి రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి చెకుముకి పరీక్ష

ప్రజాశక్తి-చోడవరం : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు (ప్రతిభా పాటవ పరీక్ష) గురువారం ఉదయం 10.30 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎ.నాగచంద్ర బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో విజేతలైన విద్యార్థులు (8, 9, 10 తరగతులలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురిని) మండల స్థాయి టెస్ట్‌కు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో 100 కన్నా ఎక్కువ మంది పరీక్ష రాసి ఉంటే రెండు రెండు టీములుగా విభజించి పంపడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 7997232443, 9849846864 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని కోరారు.

రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం

ఎమ్మెల్యే బాబూరావు

ప్రజాశక్తి- నక్కపల్లి:పేద, మధ్య తరగతి ప్రజానీకానికి మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల పరిధిని రూ.25 లక్షల వరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెంచారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. మండలంలోని దేవవరంలో బుధవారం ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేద మధ్యతరగతి ప్రజానీకానికి ఈ పథకం ఒక వరమన్నారు. ప్రజలు కార్పొరేట్ వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని గుర్తించిన ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా మంచి వైద్యం అందిస్తున్నామని, ఇకనుండి మరింతగా పూర్తిస్థాయిలో కార్పొరేట్ వైద్యం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, నరసింహమూర్తి, వై ఎస్ఆర్‌సిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పాలాభిషేకం చేస్తున్న ఉపాధ్యాయులు

తెలంగాణ సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-మాకవరపాలెం:తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల అందరికీ సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానంలోకి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మాకవరపాలెం మండలం ఏపీసిపిఎస్ఇఎ ఉపాధ్యాయులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు సూర్యప్రకాష్ మాట్లాడుతూ, తెలంగాణలో ఉపాధ్యాయులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు. పలువు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపమాకలో వాహన సేవలు కొనసాగించాలి

టిటిడి చైర్మన్‌కు వినతి

ప్రజాశక్తి-నక్కపల్లి:ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస, అధ్యయన ఉత్సవాలకు సంబంధించి వాహన సేవలను (తిరువీధి వీధి సేవలు) యథావిధిగా కొనసాగించాలని వైస్ ఎంపీపీ వీసం నానాజీ, కొల్లాటి బుజ్జి కోరారు. తిరుపతిలో బుధవారం టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డిని కలిసి సమస్యను విన్నవించి, వినతి పత్రం అందజేశారు. ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకుగాను 2015లో టిటిడిలో విలీనం చేయడం జరిగిందన్నారు.పురాతనం నుండి ఉపమాక వెంకన్న ఆలయంలో జరుగుతున్న అనేక సాంప్రదాయ ఉత్సవాలను టిటిడి అధికారులు రద్దు చేశారని చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు.ప్రస్తుతం ధనుర్మాస, అధ్యయన ఉత్సవాలు, సంక్రాంతి, కనుమ పర్వదినాల్లో జరిగే తిరువీధి ఉత్సవాలకు సంబంధించి వాహన సేవలను అధికారులు రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, తక్షణం యథావిధిగా కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఎల్లేటి సత్యనారాయణ, గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండ ఉన్నారు .

వినతిపత్రం ఇస్తున్న నానాజీ, తదితరులు

యువగళంకు తరలి వెళ్లిన నేతలు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:విజయనగరం జిల్లా పోలిపల్లిలో జరిగే యువగళం పాదయాత్ర ముగింపు సభకు నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు భారీగా తరలి వెళ్లారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో వీరంతా వెళ్లారు. ఈ సందర్భంగా జనసేన 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు మారిశెట్టి రాజా, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, కొప్పాక కళ్యాణ్, పూడి

మాకవరపాలెం:విజయనగరం జిల్లా పోలిపల్లిలో నారా లోకేష్ యువగళం ముగింపు సభకు మాకవరపాలెం మండలం నుంచి టిడిపి శ్రేణులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్ వై.పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు, మాజీ జెడ్పిటిసి శేషు కుమార్, మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు చిరంజీవి, టిడిపి పార్టీ రాష్ట్ర యూత్ కార్యదర్శి స్వామి, దుంగలవానిపాలెం సర్పంచ్ వెంకటరమణ, పైడిపాల టిడిపి నాయకులు ఎస్.శ్రీను, టిడిపి సీనియర్ నాయకుడు జోగుపాత్రుడు నర్సీపట్నం నియోజకవర్గం మీడియా ఇంచార్జ్ కోసూరు శ్రీను, రావన్నపాలెం మాజీ ఎంపిటిసి లక్ష్మినాయుడు, మండల కమిటీ సభ్యుడు బొంతు శ్రీను, సింహాద్రి, శంకరగిరి, లగుడు శ్రీను పాల్గొన్నారు.

పిఎం.పాలెం :పోలిపల్లిలో నిర్వహించిన యువగళం విజయోత్సవం, ఎన్నికల శంఖారావ సభకు జివిఎంసి 6,7వార్డులు మధురవాడ ప్రాంతం నుంచి టిడిపి, జనసేన నాయకులు, అభిమానులు బైకులు ఆటోలపై వేలాదిగా తరలివెళ్లారు. ఆరో వార్డు పీఎం పాలెం నుంచి తెలుగు యువత పార్లమెంటరీ ఉపాధ్యక్షులు, కెవిఆర్ క్యాటరింగ్ అధినేత వేరే గురునాథ్ ఆధ్వర్యంలో 1500 మంది అభిమానులు బైకులు ఆటోలపై నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. జనసేన నాయకులు సంతోష్ నాయుడు, టిడిపి నాయకులు రెడ్డి సత్యనారాయణ, కృష్ణ, బాజ్జీ, పెంటకోట బబ్బెలు పాల్గొన్నారు. ఏడవ వార్డు మిథులాపురి వుడా కాలనీ నుంచి టిడిపి కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, పిల్ల వెంకటరావు ఆధ్వర్యంలో టిడిపి నేతలు పిల్ల నర్సింగరావు, నాగోతి సూర్య ప్రకాష్, పిల్ల రాము, 7వ వార్డు యువ నాయకులు నాగోతి కుమార్ రాజ, జనసేన నాయకులు పోతిన తిరుమల రావు, పిల్ల శ్రీను,జగుపిల్లి నాని, దాదాపు 2,500మంది తరలివెళ్లారు.

పద్మనాభం: యువగళం సభకు టిడిపి మండల అధ్యక్షుడు కోరాడ రమణ, మాజీ జెడ్పిటిసి కె.దామోదరరావు, సుమంత్‌నాయుడు, లక్ష్మినాయుడు, సత్యనారాయణ, శ్రీను, కె.లీలావతి ఆధ్వర్యంలో వంద ఆటోలు, 500 బైకులలో టిడిపి, జనసేన శ్రేణులు తరలివెళ్లారు. పద్మనాభం జంక్షన్ నుంచి రేవిడి జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లారు.

అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ముగింపు సందర్భంగా భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో బుధవారం జరిగిన బహిరంగ సభకు టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు తరలి వెళ్లాయి. 8 బస్సులు 20 కార్లు 12 వ్యాన్లలో వెళ్లారు.

కె.కోటపాడు : టిడిపి బహిరంగ సభకు టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి పివిజి.కుమార్, జనసేన నాయకులు కుంచ అంజిబాబు పాతర పెల్లి సంతోష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలివెళ్లారు.

దేవరాపల్లి : యువగళం ముగింపు సభకు టీడీపీ మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, కార్యదర్శి శెరకాన సూర్యనారాయణ, ఆధ్వర్యంలో బుధవారం పార్టీ నాయకులు తరలి వెళ్లారు.

నేడు చింతపల్లికి సిఎం జగన్ రాక

ప్రజాశక్తి -చింతపల్లి:రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 21న అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో పర్యటించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఇబ్బందులు లేకుండా అన్ని రకాలుగా ఏర్పాట్లు ఎమ్మెల్యే కే.భాగ్యలక్ష్మితో కలిసి మంత్రి అమర్ పరిశీలించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి 21న ఉదయం 8:30 గంటలకు తాడేపల్లి సీఎం నివాసం నుంచి బయలుదేరి ప్రత్యేక విమానంలో 9:50 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో 10.30 గంటలకు చింతపల్లి మండలం చౌడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌లో దిగి అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా చౌడిపల్లి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు చేరుకుంటారు. అక్కడ విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తారు. అనంతరం అక్కడ నుంచి ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి రోడ్డు మార్గం ద్వారా చేరుకొని స్మాల్ టెక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లెర్నింగ్ అండ్ టీచింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. 11 20 గంటలకు ప్రత్యేక సభ ప్రాంగణంలోకి చేరుకుంటారు. అక్కడ 40 నిమిషాలు గిరిజనులను ఉద్దేశించి మాట్లాడుతారు. అనంతరం 12:30 గంటలకు సభా ప్రాంగణం నుంచి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడే దాదాపు 30 నిమిషాలు స్థానిక నాయకులతో మాట్లాడుతారు. అనంతరం 1:30 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. ప్రత్యేక విమానంలో గన్నవరం నివాసానికి చేరుకుంటారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ, పలువురు అధికారులు పర్యవేక్షించారు.

ఏర్పాట్లను అడిగి తెలుసుకుంటున్న మంత్రి అమర్‌నాథ్

జల జీవన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-రావికమతం:మండలంలోని కవ గుంటలో జల జీవన్ మిషన్ ఇంటింటికి కుళాయిల పైపులైను పనులను బుధవారం సర్పంచ్ దాసరి సూర్యకుమారి, సచివాలయ కన్వీనర్ దాసరి వరహాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ రూ.41 లక్షల నిధులు రక్షిత మంచినీటి ట్యాంకు, ఇంటింటికి పైపు లైనుకు మంజూరు చేశారన్నారు. 20,000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు, గ్రామంలో 1300 మీటర్లు పొడవు పైపులైను వేయడం జరుగుతుందని తెలిపారు. కుళాయి పైపులైను వేయించుకోలేని నిరు పేదలందరికీ మేలు జరుగుతుందన్నారు. జల జీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి పైసా ఖర్చు లేకుండా మంచినీరు అందించడం ఎంతో శుభ పరిణామన్నారు. ఈ అవకాశాన్నిప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-పాయకరావుపేట:మండలంలోని పాల్తేరు గ్రామంలో కీర్తిశేషులు దేవవరపు లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సేవా కార్యక్రమాలను కొనసాగించారు. జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు యాళ్ల వరహాలు బాబు, చిక్కాల శ్రీను, గ్రామ ఎంపిటిసి మాసిరెడ్డి చిట్టిబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ గోనెల సత్తిబాబు, జనసేన విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరపు రఘు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగేష్

పాఠశాలలకు ట్యాబ్లు పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో జడ్పి ఉన్నత పాఠశాలలకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు 287 ట్యాబ్స్ అందజేశామని, రేపటి నుంచి ఆయా స్కూళ్లో 8వ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా పంపిణీ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగంపేట హైస్కూల్ హెచ్ఎం వి.సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

సందర్శిస్తున్న సుబ్బారెడ్డి

గ్రంథాలయాన్ని సందర్శించిన రాష్ట్ర సంచాలకులు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:నర్సీపట్నం శాఖా గ్రంథాలయాన్ని బుధవారం రాష్ట్ర పౌర గ్రంథాలయశాఖ సంచాలకులు ఎంఆర్. ప్రసన్నకుమార్, మిడ్డేమిల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి సందర్శించారు. గ్రంథాలయ పని తీరును అడిగి తెలుసుకున్నారు. విశేష సేవలు అందిస్తున్న లైబ్రేరియన్ దమయంతిని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారులు తలుపులు, నాగేంద్ర, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరిని కలిశారు.

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గణేష్

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి నుంచి కొత్తవీధి మీదుగా పెదబడ్డేపల్లి వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ బుధవారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం జగన్ రూ.6 కోట్లతో ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. 40 అడుగుల రోడ్డు విస్తరణ చేయాలని అనుకున్నప్పటికీ ప్రజల అభీష్టం మేరకు 30 అడుగులకు చేపట్టనున్నామన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్ భేతిరెడ్డి రత్నం, నాయకులు భేతిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-కోటవురట్ల: ఎమ్మెల్యే గొల్ల బాబూరావు బుధవారం మండల పార్టీ అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పలు భవనాలను ప్రారంభించారు. మండల కేంద్రంలో రైతు బరోసాకేంద్రం, హెల్త్ సెంటర్, లింగాపురంలో రైతు భరోసా, సచివాలయ కేంద్రాలను, కొడవటిపూడి గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని, బి,కొత్తపల్లి గ్రామంలో సచివాలయ భవనం ,హెల్త్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలతో ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ప్రజల ముగింటకే పథకాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అనంతరం పాములవాక గ్రామంలో జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. అయితే ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల బికేపల్లి సర్పంచ్ లింగం నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, దత్తుడు రాజు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, మండల వ్యవసాయ అధికారి సరోజిని, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభకు హాజరైన నాయకులు, ప్రజలు

'ఉపాధి'పై గ్రామసభ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని జోగుంపేట గ్రామ పంచాయతీలో బుధవారం ఉపాధి హామీ పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జువ్వల లక్ష్మీ, వైస్ ఎంపిపి జక్కు నాగమణి, వైసిపి అధికార ప్రతినిధి జక్కు అప్పలస్వామినాయుడు, ఈఒపిఆర్‌డి రఘురాం, మాజీ సర్పంచ్ చిటికెల వరహాలబాబు, మాజీ జెడ్పీటీసీ చిట్ల చలపతిరావు, ఏపిఎం మంగ, డిఆర్‌పి వీరభద్రుడు, డిఆర్పీ గురుమూర్తి, ఇసి రాధిక, టిఎడబ్ల్యూ ప్రసాద్, చైతన్య, వీఆర్పీ పార్వతి, ఉపాధి హామీ సిబ్బంది, వార్డు మెంబర్ చిట్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భిక్షాటన... వంటావార్పు

కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

పరవాడలో మద్దతు తెలుపుతూ మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం 9వ రోజుకు చేరింది. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో భిక్షాటన, వంటావార్పు తో తమ నిరసన తెలియజేశారు.

కశింకోట:అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె భాగంగా కసింకోట జాతీయ రహదారి పక్కన ఖాళీ స్థలంలో చేస్తున్న దీక్షా శిబిరాన్ని బుధవారం పుణ్యవతి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్‌ను బలోపేతం చేయాలని, బడ్జెట్‌ను పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల ఆందోళనకు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చిన్నబ్బాయి, జిల్లా కార్యదర్శి ప్రకాష్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, జిల్లా నాయకురాలు డిడి.వరలక్ష్మి మద్దతు తెలిపారు. ఆందోళన కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీలు భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు, నాయకులు డి.శ్రీనివాసరావు, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగ శేషు, మండల నాయకులు తనుజ ,కాసులమ్మ పాల్గొన్నారు.

కోటవురట్ల:అంగన్వాడీలతో పెట్టుకున్న ప్రభుత్వాలు అంతమొందిపోవడం తప్పదని ఐద్వా అఖిల భారత కోశాధికారి ఎస్.పుణ్యవతి అన్నారు. మండలంలో అంగన్వాడీ కార్యకర్తలు 9వ రోజు చేపడుతున్న సమ్మెకు సంఘీభావం తెలిపేందుకు ఆమె హాజరై మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చమని కోరితే సమ్మెను నీరుగార్చే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం తగదన్నారు. ప్రభుత్వ పాఠశాల నుండి ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్, రైతు సంఘం జిల్లా నాయకులు అప్పలరాజు, అంగన్వాడి జిల్లా యూనియన్ అధ్యక్షులు దుర్గారాణి, సుబ్బలక్ష్మి, చిన్నమ్మ, పుష్ప, రాజారత్నం, దేవిడ్రాజు లక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు మాజీ మంత్రి బండారు మద్దతు

పరవాడ : పరవాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి బుధవారం మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎ.సన్యాసఅప్పారావు, ఎం అప్పలనాయుడు, వి కొండలరావు, బి తాతారావు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం సంఘీభావం

సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం అంగన్వాడీల శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం విచ్ఛిన్నం చేసే చర్యలు విరమించాలని, తాళాలు పగలకొట్టడం ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. అంగన్వాడీల పోరాటాన్ని అణిచివేయాలని చూస్తే సాగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వివి రమణ, తదితరులు పాల్గొన్నారు. వైసిపి నాయకులు, ముత్యాలమ్మపాలెం మాజీ సర్పంచ్ చింతకాయలు ముత్యాలు సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, షాపుల్లో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, అమ్మాజీ, నీలిమ, కనక, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో అంగన్‌వాడీల భిక్షాటన

అచ్యుతాపురం : అంగన్వాడీ కార్యకర్తలు మంగళవారం భిక్షాటన చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలకు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, ఐద్వా మండల కన్వీనర్ ఆర్ లక్ష్మి, అంగనవాడీ యూనియన్ నాయకులు వరలక్ష్మి, బి. జయలక్ష్మి, ఎల్. రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండల కేంద్రంలో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందక రామకృష్ణ, నాయకులు ఎరిపిల్లి రాము, బద్దిమంగా, నూకరత్నం, సుజాత, సంతోషి పాల్గొన్నారు.

కె.కోటపాడు : అంగన్వాడీ వర్కర్లు బుధవారం మండల కేంద్రంలో నినాదాలు చేపడుతూ భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో జి కుమారి, భవాని, సిపిఎం నాయకులు గండి నాయన బాబు, ఎర్ర దేవుడు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం బుచ్చయ్యపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద మానవహారంగా నిర్వహించారు. చీర కొంగు జోలె పట్టుకుని తమ డిమాండ్లు పరిష్కరించాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్రావు, యూనియన్ ప్రతినిధులు ఆది వరలక్ష్మి, ఎలిశెట్టి అమ్మాజీ, భానుమతి, ఈశ్వరి పాల్గొన్నారు.

చోడవరం : అంగన్వాడీలు స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్షలు బుధవారం కొనసాగించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాన్ని విరమించేది లేదన్నారు.

యలమంచిలి : అంగన్వాడీలు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 9వ రోజుకు చేరింది. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం, సిఐటియు నాయకులు బి.శశికళ, జి.అప్పల రత్నం, అంగన్వాడీ వర్కర్స్ జి.ఉష, పి.హైమ, జి.సోమలక్షి తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు నిరసన చేపట్టారు. తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసి, మండల కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు వినూత్న రీతిలో భిక్షాటన చేశారు. వీరికి సిఐటియు, సిపిఎం నాయకులు మద్దతు పలికారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, పద్మ, సన్యాసమ్మ,అమ్మాజీ, కోమలి పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : అంగన్వాడీలు తలపెట్టిన 9వ రోజు నిరసన శిబిరాన్ని బుధవారం సిఐటియు నాయకులు ఎస్ బ్రహ్మాజీ ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీలు రామలక్ష్మి, అంజలి, హేమలత, జయలక్ష్మి, ఉమాదేవి, సరస్వతి, తులసి లక్ష్మి, భవాని, లక్ష్మీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:అంగన్వాడీలు సమ్మెలో భాగంగా బుధవారం నర్సీపట్నంలో బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, కనీసవేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, నర్సీపట్నం కన్వీనర్ టి.ఈశ్వరావు, ఐద్వా జిల్లా ట్రేజరర్ కెవి.సూర్యప్రభ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు వి.సామ్రాజ్యం, డి.మహలక్ష్మీ, కృష్ణవేణి, శోభా, నాగమణి పాల్గొన్నారు.

రావికమతం: అంగన్వాడీల సమ్మె తొమ్మిదో రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలో భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ, తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి న్యాయం చేయాలని, తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు బీ.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ:మండల కేంద్రంలో సిఐటియు జిల్లా సభ్యులు ఎం.మంగతాయి, డివిజన్ నాయకురాలు భ్రమరాంబ ఆధ్వర్యంలో భీక్షాటన చేశారు. రోడ్డుకు అడ్డంగా బైటాయించి నినాదాలు చేశారు. తక్షణమే తమ డిమాండ్లు పరిష్కరించాలని భారీ ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సత్య, తోకల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వడ్డాది :అధికారుల ఆదేశాల మేరకు వాలంటరీలు, వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో అంగన్వాడీల నిర్వహణ తూతూ మంత్రంగా కొనసాగుతున్నాయి. లోపూడి 2 అంగన్వాడి కేంద్రాన్ని నామమాత్రంగా తెరిచారు. అంగన్వాడి పరిధిలో 14 మంది పిల్లలు ఉన్నా వారు కేంద్రానికి రాలేదు.ఎల్.సింగవరంలో అంగన్వాడి కేంద్రం నిర్వహించేవారే కరువయ్యారు.

రోలుగుంట:తమ సమస్యలు పరిష్కరించాలంటూ రోలుగుంటలో అంగన్వాడీలు బుధవారం బిక్షాటన చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించి వెంటనే తమను ఆదుకోవాలని నినాదాలు చేశారు. గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు పాల్గొన్నారు.

మాడుగుల: అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేశారు. మాడుగుల బస్టాండ్ సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తల వద్దకు జిల్లా డిసిసి అధ్యక్షుడు బొడ్డు శీను, నియోజకవర్గ ఇన్చార్జ్ పడాల కొండలరావులు సమ్మెలో పాల్గొన్నారు. భిక్షాటన చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యేసు రాజు, మై చర్ల జగ్గారావు, బోయిన అప్పారావు పాల్గొన్నారు.

కేంద్రాలు తెరిచారు..నిర్వహణ మరిచారు..

కోటవురట్ల:అంగన్‌వాడీల సమ్మెను భగ్న కలిగించే విధంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ, పోలీస్, రెవెన్యూ సిబ్బందితో తాళాలు బద్దలు కొట్టి కేంద్రాలను మంగళవారం తెరిపించింది. బుధవారం తెరచుకోకపోవడం విశేషం. కేవలం అంగన్వాడీ కార్యకర్తలపై కక్షపూరితంగా వ్యవహరించిందే గాని వాస్తవానికి చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు పోషక విలువల అందించాలన్న ఆలోచన ఎంత మాత్రం లేదంటూ పలువురు పలు సంఘాల నాయకులు ఆరోపణలు గుప్పిస్తున్నారు.బుధవారం చాలా అంగన్వాడీ కేంద్రాలు తెరుచుకోకపోవడంతో చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు కేంద్రాలకు వచ్చి వెనుతిరిగారు.

విశాఖపట్నం : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమ్మె శిబిరంలో ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు వై.తులసి మాట్లాడారు. విఒఎలకు, ఆర్‌పిలకు అంగన్వాడీ సెంటర్లు అప్పజెప్పడం తగదన్నారు. అంగన్‌వాడీల పోరాటానికి జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నూకరాజు, ఉరుకూటి రాజు, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సుధాకర్, సమగ్ర శిక్ష జెఎసి రాష్ట్ర అధ్యక్షులు కాంతారావు, సిఐటియు సీనియర్ నాయకులు బి.వెంకటరావు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాంబాబు మద్దతు తెలిపారు.

పద్మనాభం : అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున వంటావార్పు నిరసన చేపట్టారు. సిఐటియు నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి రవ్వ నర్సింగరావు, లక్ష్మి పాల్గొన్నారు.

పెందుర్తి : అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం వంటావార్పు నిరసన చేపట్టారు. యూనియన్